


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:255 శనివారం ,8-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# క్లస్టర్ విధానంలో

## రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి





2లో

- మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి
- పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు
- 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ. 1,01,899 కోట్లు పెట్టుబడులకు, 85870 ఉద్యోగాలకు ఎస్ఐపీబీలో ఆమోదం
- 16 నెలలుగా ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05870 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్

**అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు...అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు..విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపీబీ ఆమోదించింది. వీటి ద్వారా రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తంగా రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి. క్షేత్ర స్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గత పాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని... క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా... రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం... పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసుకోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి అన్నారు

**మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు**

"రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి.

## మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం

- రూ.2.5 కోట్ల నగదు నజరానా
- ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం
- గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి
- మహిళా క్రికెటర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్




2లో

అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు.

## తెలుగు జాతి ప్రగతికి పునాది వేసిన మహామనిషి ఆచార్య ఎన్జీ రంగా

### - ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ఘన నివాళులు

**అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ఆధునిక భారతదేశ శాస్త్రవిజ్ఞాన రంగాలకు దారి చూపించిన మహోన్నత మేధావి, రైతు సంక్షేమం కోసం జీవితాంతం పోరాటం చేసిన వెలుగుదిక్సూచి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగు జాతి గర్వకారణం పద్మ విభూషణ్ ఆచార్య యన్.జి. రంగా గారి 125వ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ఘనంగా నివాళులు అర్పించారు. ఆచార్య రంగా గారి మేధస్సు, పరిశోధన, సేవాస్ఫూర్తి, ప్రజాసంకల్పం నేటి తరాలకు శాశ్వత ప్రేరణ అని మంత్రి గుర్తుచేశారు.రైతుల హక్కుల కోసం రాజీ పడకుండా పోరాడిన గొప్ప నాయకుడైన రంగా గారి మార్గం అనుసరించాల్సిన ధర్మమని పేర్కొన్నారు. శాస్త్రీయ దృష్టి, సాంకేతికత, ఆధునిక వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి అనే విలువలతో నిండిన ఆయన ఆలోచనలు ఇప్పటికీ భారతదేశానికి మార్గదర్శకాలు అని మంత్రి అన్నారు. ఆచార్య రంగా గారి ఆశయాలందే రాష్ట్రంలో రైతు సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న ఆధునిక పథకాలు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అన్యాయానికి ఎదురు నిలిచి రైతును రక్షించే ధైర్యం, సత్యానికి కట్టుబాటు, దేశాభివృద్ధి పట్ల అంకితభావం రంగా గారి నిజమైన వారసత్వమని పేర్కొన్నారు. రైతు, గ్రామం, దేశం అనే మూడు విలువలకు ప్రాణం పెట్టిన రంగా గారి యుగప్రవర్తక సేవలను స్మరించుకుంటూ, ఆయనకు శతశత నమస్కారాలు చెప్పుకుంటున్నామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## ఏపీలో పర్యాటక రంగానికి ప్రత్యేక గుర్తింపు

- లండన్ లో ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన
- హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ఏపీలోని పర్యాటక ప్రదేశాలు సందర్శించాలని పిలుపు
- పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లకు ఆహ్వానం..
- భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ
- లండన్ లో ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ పర్యటన



2లో

**అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** భవిష్యత్తు అంతా పర్యాటకానిదే అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. లండన్ లో వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శన ముగిసిన అనంతరం ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శనలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది రాష్ట్ర పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు మంచి వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎం సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ పర్యాటక ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి ఆహ్వానించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీని విడుదల చేశామని తెలుపుతూ ఏపీకి రండి... స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించండి.. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఏపీ పర్యాటక అభివృద్ధికి దోహదపడండి అని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు.. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక రంగం గేమ్ చేంజర్ అని, ఈ క్రమంలో ఏపీ పర్యాటకాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు. కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. 15 నెలల కాలంలో తాము రూ.12 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. ఎకో, అడ్వెంచర్, బీచ్ టూరిజంలలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని, అంతేగాక వెల్ నెస్ సెంటర్స్, ఆయుర్వేద కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రదేశం

## వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవం

### రాష్ట్ర ప్రజలకు మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు

అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : వందేమాతరం జననీ గీతం పుట్టి 150 ఏళ్లైన ఈ చారిత్రాత్మక సందర్భం దేశ ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని

2లో

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా..!

### - ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతపై ఆవేదన
### - ఈ ఘటనపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఆదేశం

**అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఘటనపై లండన్ పర్యటనలో ఉన్న గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు

2లో

## ఘనంగా వందేమాతరం గేయ 150 సంవత్సరాల ఉత్సవం

### వందేమాతరం స్ఫూర్తితో వికసిక్ భారత్ నిర్మాణం

### యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా. వి. రాధికా రెడ్డి



2లో

# ప్రజల చేతిల్లోనే

## పల్లె రహదారుల సమాచారం

- త్వరలో అందుబాటులోకి 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం'
- పైలెట్ ప్రాజెక్టుగా అడవి తల్లి బాటకు అనుసంధానం
- సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0
- క్షేత్ర స్థాయి పర్యటనలతో జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పనుల పరిశీలన
- స్వచ్ఛ జలం.. గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్



2లో

అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) : పల్లె ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ గారు వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్ర

### విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**అమరావతి, నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి)**

స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్రని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ గేయం 'వందేమాతరం'కి 150 సంవత్సరాలు పూర్తయ్యాయిన

2లో

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల సంబురాలు

**అమరావతి నవంబర్ 7 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి)**

స్వాతంత్ర్య పోరాటానికి బీజం వేసి కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలను ఒక తాటిపైకి తెచ్చిన గేయం వందేమాతరమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, గౌరవ శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు గారు మాట్లాడుతూ.. మన జాతీ గొప్పతనం, ఔన్నత్యం నలువైపుల చాటిచెప్పిన గొప్ప గేయం వందేమాతరం అన్నారు. 150 ఏళ్లు చరిత్ర కలిగిన వందేమాతరం గేయాన్ని 145 కోట్ల మంది ప్రజలు ఇప్పటికీ ఆనందంగా పాడుకోవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. భారత దేశ గొప్పతనం వర్ణిస్తూ బంకించంద్ర చటర్జీ గారు 150 ఏళ్లు సజావుగా నిలిచేలా వందేమాతరం గేయం రాశారన్నారు. ప్రతీ భారతీయుడు గర్వించేలా వందేమాతరం గేయం రూపొందించారన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గేయంలో ఉన్న ప్రతీ పదానికి గల అర్థాన్ని వివరించారు.మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర

2లో

## మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం




(మొదటిపేజీ తరువాయి )

ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.

# వందేమాతరం 150

## ఏళ్ల సంస్మరణోత్సవం

(మొదటిపేజీ తరువాయి )

మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం యొక్క పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. భారత మాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి కొత్త స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు."వందే మాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు..మన భారతీయుల అస్మిత, అభిమానం, ఔన్నత్యానికి ప్రతీక" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ద

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఘటనపై

## మంత్రి కందుల దుర్గేష్ ఆరా..!

(మొదటిపేజీ తరువాయి )

ఈ ఘటనకు సంబంధించిన కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై విభిన్న కోణాల్లో క్షుణ్ణంగా విచారణ చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీకి మంత్రి దుర్గేష్ ఫోన్ ద్వారా పలు సూచనలు చేశారు.

# ఘనంగా వందేమాతరం గేయ 150 సంవత్సరాల ఉత్సవం

## వందేమాతరం స్ఫూర్తితో వికసిక్ భారత్ నిర్మాణం

## యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా. వి. రాధికా రెడ్డి

(మొదటిపేజీ తరువాయి )

విజయవాడ, నవంబర్ 7 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : వందేమాతరం గేయాన్ని స్ఫూర్తి గా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఐక్యంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని యూనివర్సిటీ రిజిస్టార్ డా వి. రాధికా రెడ్డి అన్నారు.నగరంలోని డా. ఎన్.టి.ఆర్.ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలు,వాటి అనుబంధ కళాశాలలలో వందేమాతరం గీతం ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారన్నారు. వందేమాతరం గేయాన్ని డిప్యూటీ రిజిస్టార్లు, జాయింట్ రిజిస్టార్లు, సిబ్బందితో రిజిస్ట్రార్ రాధికా రెడ్డి ఆలపించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందేమాతర మహెూన్నత గేయ విశిష్టతను తెలియజేసేలా నేటి నుండి ఏడాది పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. వందేమాతర గేయం మనలో దేశభక్తిని పెంపొందించి దేశ స్వాతంత్ర్య సమపార్జనకు మనలో ఉత్తేజాన్ని నింపిందన్నారు. వందేమాతరం వేడుకలలో పాల్గొనడం తనకు చాలా ఆనందంగా ఉందని రిజిస్ట్రార్, డా. వి.రాధికా రెడ్డి అన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టార్లు, జాయింట్ రిజిస్టార్లు పాల్గొన్నారు.

## ఏపీలో పర్యాటక రంగానికి

# ప్రత్యేక గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి )




అని తెలిపారు. ఎకో టూరిజం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా మారడంతో పాటు నంబర్ వన్ గా నిలవాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.విభిన్న జాతుల, మతాల, సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐకమత్యమే తమ బలమని చెబుతూ భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ సందర్భంగా వికసిక్ భారత్ లక్ష్యం దిశగా తాము అడుగులు వేస్తున్నామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల లండన్ పర్యటన ముగియడంతో ఏపీకి తిరుగు ప్రయాణం అవుతారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో

## 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్ర

(మొదటిపేజీ తరువాయి )

పూర్తి రూపాన్ని సమూహంగా ఆలపించే కార్యక్రమంను విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో, వారిలో దేశభక్తిని నింపడంలో 'వందేమాతరం' గేయానిది గొప్ప పాత్ర అని, 'వందేమాతరం' నినాదంతో బ్రిటిష్ పాలకులకు భారతీయులు ఎదిరించారని అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన 'వందేమాతరం' గేయానికి 150 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో ఏడాది పొడవునా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, నవంబర్ 7, 2025 నుంచి 2026 నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా సంవత్సరం పొడవునా కార్యక్రమాలు నిర్వహించనున్నారన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ.రవీంద్రరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో కోర్టులో చంద్రశేఖర్ అజాద్‌కు 16 కొరడాల దెబ్బల శిక్ష విధించగా, తనపై పడుతున్న ఒక్కొక్క దెబ్బకు వందే మాతరం అంటూ ఆ పోరాటయోధుడు అరిచాడంటే ఆ నినాదం స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతగా ప్రభావం చూపిందో అర్థం చేసుకోవచ్చు అని అందరిలో స్ఫూర్తినింపారు.

# క్లస్టర్ విధానంలో

# రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి )

అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిధ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్ లకు చెందిన హెూటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి."అని సీఎం చెప్పారు.

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి**

ఈ నెల, 14,15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**12వ SIPB సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు**

1. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు.
2. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు.
3. NPSPL అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు
4. క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ - రూ.1,154 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు
5. SCIC వెంచర్స్ ఎల్ఎల్పీ - రూ.550 కోట్లు - 1130 మందికి ఉద్యోగాలు.
6. ఇండిచిప్ సెమీ కండెక్టర్స్ లిమిటెడ్ - రూ.22,976 కోట్లు - 1241 మందికి ఉద్యోగాలు.
7. ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ - రూ.150 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు
8. మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ - రూ.110 కోట్లు - 700 మందికి ఉద్యోగాలు
9. క్వార్బ్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.115 కోట్లు - 2000 మందికి ఉద్యోగాలు
10. కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,172 కోట్లు - 9,681 మందికి ఉద్యోగాలు
11. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,200 కోట్లు - 30 వేల మందికి ఉద్యోగాలు
12. ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.119 కోట్లు - 2,000 మందికి ఉద్యోగాలు
13. SAEL సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1728 కోట్లు - 860 మందికి ఉద్యోగాలు
14. నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ - రూ.7972 కోట్లు - 2,700 మందికి ఉద్యోగాలు
15. మైరా బే వ్యూ రిసార్ట్స్ - రూ.157 కోట్లు - 980 మందికి ఉద్యోగాలు.
16. విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.51 కోట్లు - 750 మందికి ఉద్యోగాలు
17. సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1247 కోట్లు - 1,100 మందికి ఉద్యోగాలు
18. సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ - రూ.8570 కోట్లు - 1000 మందికి ఉద్యోగాలు
19. వాల్లున్ ల్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1682 కోట్లు - 415 మందికి ఉద్యోగాలు
20. ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ - రూ.44,000 కోట్లు - 3000 మందికి ఉద్యోగాలు
21. వాసంగ్ ఎంటర్ ప్రైస్ - రూ.898 కోట్లు - 17,645 మందికి ఉద్యోగాలు
22. బిర్లాను లిమిటెడ్ - రూ.240 కోట్లు - 588 మందికి ఉద్యోగాలు
23. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - రూ.1,090 కోట్లు - 1250 మందికి ఉద్యోగాలు
24. భారత్ డైనమిక్స్ - రూ.489 కోట్లు - 500 మందికి ఉద్యోగాలు
25. డాజ్కో ప్రైవేట్ లిమిటెడ్ - రూ.1234 కోట్లు - 1454 మందికి ఉద్యోగాలు
26. శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.12 కోట్లు - 1500 మందికి ఉద్యోగాలు

# ప్రజల చేతిల్లోనే

## పల్లె రహదారుల సమాచారం

(మొదటిపేజీ తరువాయి )

మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్ర పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూత్రప్రాయంగా ఆమోదించారని, ఆర్థిక శాఖ నుంచి సమ్మతి రావాల్సి ఉందన్నారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి? అవి ఎలా ఉన్నాయి? అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ సాంకేతికత ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో ఆ విధమైన వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ సిస్టంకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో పనుల పరోగతిని పరిశీలించే అవకాశం కలుగుతుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే మా ఉద్దేశంఅడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు రిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనబడడం లేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి రూ.1,158 కోట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించాం. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయండి. ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోండి. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలి. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలి. పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం.. పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలి. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలి.త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టిపల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నాం. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలి. నీటి నాణ్యత పక్కాగా ఉండాలి. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలి. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించాం. 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తాను. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించాం.మార్చినాటికి కోటి



మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలి. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5,847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తాం. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించాం. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలి. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలి. క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తాం. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫోటోతో కూడిన పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మన ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తాం. రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తాం. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుంద"న్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్, గాయత్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టిడిపీ కేంద్ర కార్యాలయంలో

# ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల సంబురాలు

(మొదటిపేజీ తరువాయి ) బాబు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో ప్రతీ ఒక్కరి నోట వినిపించిన పదం వందేమాతరమన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వందేమాతరం ఉద్యమంలా సాగిందన్నారు. 1905 బెంగాల్ విభజన సమయంలో జరిగిన వాస్తవ ఘటనలను వివరించారు. నీలి మందు పంటకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసినప్పుడు మహిళలను బ్రిటీష్ సైన్యం క్రూరంగా హింసిస్తే వారి నోట వందేమాతరం పదం వచ్చిందన్నారు. అంతే గాని పంట పండిస్తామనలేదన్నారు. నేటి తరం యువత వందేమాతరం గేయ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. టీడీపీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయుల కుల, మత, ప్రాంతాల ఐక్యతకు వందేమాతరం గేయం పునాదిగా నిలిచిందన్నారు. ప్రభుత్వం మారకుండా ఉంటే ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉంటుందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యాములం అయ్యిందన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, అయ్య దేవర కాళేశ్వరరావు, కళా వెంకట్రావు లాంటి స్వాతంత్ర్య ఉద్యోమ నాయకుల గొప్పతనం గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యులు ఏవీ రమణ, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి, హజ్ యాత్ర కమిటీ ఛైర్మన్ హసన్ భాష, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బ్బాబు మరియు కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయం ఆలపించారు.

# నందిగామలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 7,లక్ష్యం న్యూస్**

నందిగామ పట్టణం మార్కెట్ యార్డు నందు పత్తి రైతుల ప్రయోజనార్థం సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ు "రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పత్తిని విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలి. బయ్యర్లు మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు రైతు పక్షాన పనిచేయాలి. ఎక్కడా అసౌకర్యం లేదా అసంతృప్తి కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి," అని సూచించారు.



బయ్యర్ బాల నరసింహ నాయక్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కెటింగ్) రాజబాబు గార్లతో కలిసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన ఆమె, 12 తేమ శాతం దాటి ఉన్న పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు.

తాజాగా అకాల వర్షాలు, తుఫానుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేసిన ఎమ్మెల్యే సౌమ్య , "కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షాన ఉంటుంది. రైతుల కష్టం వృథా కాకుండా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు,వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్

## సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల : నవంబర్ 07 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )**

మాచర్ల పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ వర్షాల సమయంలో కారుతుండడం, పోలీస్ సిబ్బందికి నివాస క్వార్టర్స్ లేకపోవడం వంటి సమస్యలను అర్బన్ సీఐ వెంకటరమణ స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సీఐ వెంకటరమణ, ఎస్సై అనంతకృష్ణతో కలిసి స్వయంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. సిబ్బంది సౌకర్యాల కోసం త్వరలోనే చర్యలు తీసుకునేలా కృషి చేస్తాను, అని హామీ ఇచ్చారు.

# పెద్దాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

## చైర్మన్ నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకారం

**వీరులపాడు నవంబర్ 7,లక్ష్యం న్యూస్**

వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో గురువారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా నిమ్మల రాజేంద్ర ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , కూటమినేతలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిమ్మల రాజేంద్రను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన సమర్థవంతంగా, నిబద్ధతతో పనిచేయాలని ఆయనకు సూచించారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ ు "కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోంది. అభివృద్ధి మరియు సంక్షేమం అనే రెండు కళ్ళుగా కూటమి పాలన ముందుకు సాగుతోంది. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. తదుపరి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుంది. నిమ్మల రాజేంద్ర 2019%-%24



మధ్య వైసీపీ అరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గ్రామంలో 44 ఓట్లు అప్పటి పాలకులు అధికారం అడ్డుపెట్టి తొలగించిన రాజేంద్ర న్యాయస్థానాలను ఆశ్రయించి ధైర్యంగా న్యాయపోరాటం చేసి తిరిగి ఆ ఓట్లను రాబట్టారని" గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య పెద్దాపురం గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, ఎనర్జీ ఎస్ నిధుల కింద వేసిన సిమెంట్ రోడ్లు, రైతుల ప్రయోజనార్థం మంజూరైన గోకులం షెడ్లు, అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం



సహాయనిధి చెక్కులు అందజేసిన విషయాలను ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో అభివృద్ధి కొనసాగుతుందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు మరియు పెద్దాపురం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహోజ్వల మంత్రం వందేమాతరం.

## - గీతానికి 150 ఏళ్లు



**మాచర్ల ఇంచార్జి : నవంబర్ 07 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )**

వందేమాతరం జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, అనంతరం వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ వెంకటరమణ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం. ఈ గీతం ఇచ్చిన ప్రేరణతో ప్రతి పౌరుడూ ఓ ఉద్యమ కణికగా మారారు. ఉరికొయ్యలు కళ్లముందు కనిపించినా 'వందేమాతరం' గీతాన్ని విడవని అమరులు అనేకమంది ఉన్నారు. పండితుల నుంచి పామరుల వరకు ఇది ఒక విప్లవ సాహిత్యం," అని అన్నారు. స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన ఈ జాతీయ గీతానికి నేటితో 150 ఏళ్లు పూర్తవుతున్నాయి. బంకిమ్ చంద్ర ఛటర్జీ గారు 1875 నవంబర్ 7న వందేమాతరం గీతాన్ని రచించారు," అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్సై అనంతకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వందే మాతరానికి' 150 ఏళ్లు



**కొల్లిపర నవంబర్ 07 (లక్ష్యం న్యూస్)**

మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో వందేమాతర గీతం ఆలపించి150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎంపీడీవో వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగస్తులు అందరూ కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా



ఎంపీడీవో వి. విజయలక్ష్మి మాట్లాడుతూ.... బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం, అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది. ఇది 1870లలో ఆయన 1875 నవంబరు 7న వ్రాయబడింది, ఆయన బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగంగా 1882లో మొదటిసారి ప్రచురించబడిందని, ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ ఇవ్వాల్టి నుంచి వచ్చే ఏడాది %చీూ౦% 7 వరకు దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనుంది. ఇవాళ ఢిల్లీలో నిర్వహించనున్న వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొంటారని, స్వాతంత్ర ఉద్యమ కాలంలో స్వాతంత్ర ఉద్యమకారులందర్నీ కూడా ఈ వందేమాతర గీతం ఉత్తేజాన్ని కలిగించిందని, అందరినీ ఏకతాటి మీద నడిపించిందని, ఇది ఎంతో గర్వకారణం అని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సి హెచ్ భార్గవ్, తహసిల్దార్ జి సిద్ధార్థ్, స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి కిరణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభు కిషోర్, పంచాయతీరాజ్ ఏ ఈ అవుతూ సాంబిరెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి ఝాన్సీ లత, వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు అలకనంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో

## పాల ఉత్పత్తుల విక్రయ దుకాణం ప్రారంభం



గుంటూరు నవంబర్ 7( లక్ష్యం న్యూస్) రోగులు త్వరితంగా కోలుకునేందుకు పాలు, పాల ఉత్పత్తుల వంటి బలవర్ధకమైన పౌష్టికాహారం అవసరం ఉందని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డైరీ ప్రొడక్ట్స్ దుకాణాన్ని స్థానిక కార్పొరేటర్ సమత ,ఆర్గనైజర్ నాయుడమ్మతో కలిసి ప్రారంభించారు. దుకాణంలోని వివిధ రకాల పాల ఉత్పత్తులు, శీతల పానీయాలను పరిశీలించారు. రోగులకు వ్యాధుల నుండి త్వరగా కోలుకునేందుకు ,ఇటువంటి ఉత్పత్తులు అధికంగా ఉపయోగపడతాయని అన్నారు. నిర్వాహకులను అభినందించారు .ప్రభుత్వ ఆసుపత్రిలో ,ఆసుపత్రి అందించే పాలు ,ఆహారంతో పాటు, ఇటువంటి పాల ఉత్పత్తులు కూడా రోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, పాలు ,పెరుగు, శీతల పానీయాలు, పాలతో కూడిన ఉత్పత్తులతో రోగికి బలవర్ధకమైన ఆహారం అంది,వ్యాధులనుండి త్వరితంగా కోలుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగావ్యాధులతో చికిత్స పొందే వృద్ధులు ,పిల్లలు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఈ పాల ఉత్పత్తులు మేలు చేస్తాయని, ఆరోగ్యం కోలుకునే విధంగా చేస్తాయని నసీర్ అహ్మద్ అన్నారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ సమత, ఆర్గనైజర్ నాయుడమ్మ మాట్లాడారు.

# ఆత్మ నిర్భార భారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి నాయకులు

**యడ్లపాడు నవంబర్ 7 లక్ష్యం న్యూస్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా ఇంటింటా స్వదేసి ప్రతి ఇంట స్వదేసి కరపత్రాలను మండల అభివృద్ధి అధికారి హేమలతాదేవి, పంచాయతీ కార్యదర్శి ఏ శశికళ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆవిష్కరించరు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ అనే నినాదంతో ప్రతి గడపకు స్వదేశీ వస్తువులని కొనండి అని బిజెపి నాయకులు తో కలిసి యడ్లపాడు గ్రామంలో స్టిక్కర్లు అంటించి, పాంప్లెంట్లు పోస్టర్లు గ్రామంలో ప్రజల అందరికీ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఇంటిలో కి స్వదేశీ వస్తువులనే కొనుక్కుంటే మన దేశానికి వచ్చే లాభం మీద అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తులాబంధుల



సత్యనారాయణ ఆత్మ నిర్భరభారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ బండారు నాగరాజు బిజెపి పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మల్లెల శివనాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి గట్టా హేమా వరి కోటి నాగేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర



రాజు మోర్చా మల్లా కోటేశ్వరరావు ఎస్సీ మోర్చా బందెల శ్రీనివాసరావు నేలటూరి యేసు రత్నం నక్క వెంకట దుర్గ నక్క నాగేశ్వరరావు మొదలగువారు పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# రెడ్డి గారి ఫిష్ కర్రీ హెూటల్ ప్రారంభం

**గుంటూరు నవంబర్ 7 (లక్ష్యం న్యూస్)** .మాంసాహార ప్రియులకు నగరంలో మరో నూతన హెూటల్ అందుబాటులోకి వచ్చింది. డొంక రోడ్డు కూడలిలోని రెడ్డి గారి చాపల పులుసు హెూటల్లు నుఎమ్మెల్యే నసీర్ అహ్మద్ శుక్రవారం ప్రారంభించారు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చిట్టిబాబుతో కలిసి ఆయన హెూటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. హెూటల్లో ఏర్పాటు చేసిన చాపల వంటకాలను పరిశీలించారు. రుచులను ఆస్వాదించారు.




నిర్వాహకులు గురు ప్రసాద్ రెడ్డి ని అభినందించారు. నగరంలోని ,అలాగే రాజధాని లోని, మాంసాహార ప్రియులంతా పేరుందిన రెడ్డి గారి చాపల పులుసు హెూటల్లో నీ ఐటమ్స్ నుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ రకాల చాపలతో ,వివిధ వంటకాలతో నాణ్యతకు, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ, అందుబాటు ధరల్లో ,చేపల కూరలు అందుబాటులో ఉండడం హర్షదాయకమన్నారు. మాంసాహార ప్రియులంతా ఈ హెూటల్కు విచ్చేసి ,అన్ని రకాల వంటకాలను అందిపుచ్చుకోవాలని నసీర్ అహ్మద్ కోరారు. ఆర్గనైజర్ గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చాపల పులుసు తోపాటు వైట్ రైస్ తదితర కాంబో ఐటమ్స్ ను అందిస్తామని ,అలాగే అందుబాటు ధరల్లో విక్రయించడానికిముందుకు వివరించారు.

# సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్.



మంగళగిరి నవంబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి, మిథాలీ రాజ్. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన శ్రీచరణి, మిథాలి రాజ్‌కు స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్ . ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని అభినందించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. శ్రీచరణి, మిథాలి రాజ్‌లతో సమావేశమైన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్.వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో పంచుకున్న శ్రీచరణి. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారన్న సీఎం చంద్రబాబు. గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీచరణికి ఘన స్వాగతం పలికిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు. శ్రీచరణి, మిథాలీ రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్...

# వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు

## - చిలకలూరిపేటలో ఘనంగా వేడుకలు, ర్యాలీ, సామూహిక గీతాలాపన

**చిలకలూరిపేట నవంబర్ 7 లక్ష్యం న్యూస్**

మాజీమంత్రిశాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత జాతీయ గీతం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ఈ చారిత్రక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు సమద్ ఖాన్, పట్టణ కార్యదర్శి మద్దిమల రవి,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తిని చాటుతూ పట్టణ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం నినాదాలతో పట్టణం మారుమోగింది ర్యాలీ అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని ఘనంగా నివాళులర్పించారు.వందేమాతరం గీతం యొక్క గొప్పదనం, చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్రపై కౌన్సిలర్లు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పి శివకుమారి, కే ప్రమీల, కంచర్ల కరుణ,బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, జంగ సుజాత, షేక్ నసీమా బేగం, బిట్రా రాజేంద్ర,టీడీపీ మహిళ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నవారంతా ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని




ఆలపించారు.ఈ వేడుకల్లో టీడీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్రరాష్ట్రప్రభుత్వాలుప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందేమాతరం150 ఏళ్ల వేడుకలు

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు

**యద్లపాడు నవంబర్ 7 లక్ష్యం న్యూస్**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు బిజెపి రాష్ట అధ్యక్షులు పివిఎన్ మాధవ్ఆదేశాలతో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనలతో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరలు పూర్తి అయిన సందర్భంగా వంకాయలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి. అర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో వందేమాతర గీతం 150వ సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులతో కలసి పాల్గొన్న వారందరూ సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు.పాల్గొన్నవక్తలు,ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ వందేమాతరం విశిష్టతనుతెలియజేశారు."వందేమాతరం" అంటే "తల్లిదేశానికి నమస్కారం" అనే అర్థంఅని అన్నారు, భారతదేశ స్వాతంత్ర సమరంలో ఈ గీతం ఎంతగానో ఉపయోగపడింది ఈ గీతంలో మన భారతమాతను పచ్చని పంటలతో నిండిన నదినీటితో సంపన్నమైనదనిచల్లని గాలులు వీచే పవిత్ర భూమిపూల సుగంధంతో, ప్రకృతి అందాలతో మెరిసేది మధురమైన భాషలు మాట్లాడే ప్రజలతో నిండినది అని వర్ణించారు దేశం మనకు ఆనందం, శాంతి, వరాలు ఇచ్చే తల్లిలా ఉందని ఈ గీతం చెప్తుంది.అందుకే ప్రతి భారతీయుడు గర్వంగా ఈ గేయం పాడాలి అని సూచించారు.బకించంద్ర చటర్జీ రాసిన ఈ దేశభక్తి గీతం ఎంతో ప్రచుర్యం పొందిందని అన్నారు. ఉపాధ్యాయులు సమక్షంలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా స్వదేసి ప్రతి ఇంట స్వదేశీ ప్రతిజ్ఞ పత్రాలను అందజేసి వారిచేత సంతకాలు సేకరించి 390 మంది విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేయించరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి అర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, యువ మోర్చా అధ్యక్షులు మల్లా



కోటేశ్వరరావు, ఎస్ సి మోర్చా అధ్యక్షులు బందెల శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లిటిల్ ఏంజల్స్ స్కూల్ లో గంజాయిపై అవగహన సదస్సు..






## -విద్యార్థులారా గంజాయి కు బానిస కావద్దు..

## -అడిషనల్ ఎస్పీ ఇంచార్జి జగదీశ్ నాయక్

**బాపట్ల రూరల్ నవంబర్ 07(లక్ష్యంన్యూస్)**

ఈగల్ ఐ జీ పి ఆ.కే. రవికృష్ణ ఐ పి ఎస్ ఆదేశాలు మేరకు,.ఈగల్ ఎస్. పి కె.ఏం. మహేశ్వర్ రాజు., ఈగల్ ఎస్.పి నాగేష్ బాబు , బాపట్ల జిల్లా ఎస్ .పి బి. ఉమా మహేశ్వర్ సూచనలు ప్రకారం అడిషనల్ ఎస్పీ ఇంచార్జి/సీసీఎస్ డిఎస్పీ బాపట్ల జగదీశ్ నాయక్ శుక్రవారం బాపట్ల పట్టణంలో బాపట్ల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఈగల్ విభాగం యొక్క విధి విధానాలు మరియుగంజాయి కి సంబంధించి వాటి వలన కలిగే అనర్థాలు మరియు గంజాయి కేసుల శిక్షల గురించి తెలియజేయడం జరిగింది..అదేవిధంగా పిల్లలు ఏ విధంగా గంజాయి బారిన పడుతున్నారు అని అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 1972కోసం తెలియజేయడం జరిగింది.అందరి చేత డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం చెప్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 180 మందిలిటిల్ ఏంజల్స్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మరియు ఈగల్ టీం పాల్గొనడం జరిగింది అన్నారు.విద్యార్థులకు రోడ్ సేఫ్టీ మరియు సైబర్ క్రైమ్స్ పై

# బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.6600 కోట్ల నిధులు

## - యం పి.తెన్నేటి కృష్ణ ప్రసాద్

## - బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.14.75 కోట్ల తో రహదారులు అభివృద్ధి

## - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల నవంబర్ 7(లక్ష్యం న్యూస్)**

బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాజెక్టు నిర్మాణాల ఏర్పాట్లు కు కేంద్రం ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం బాపట్ల మండలం గుడిపూడి గ్రామం నందు రూ.2 కోట్లు నాబార్డు నిధులతో 3 కిమి పంచాయతీ రాజ్ ద్వారా నిర్మాణం చేపట్టే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలిసి యంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యం పి మాట్లాడుతూ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వివిధ రకాల ప్రాజెక్టుల నిర్మాణాల ఏర్పాటు కు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 6600 కోట్లు తీసుకొచ్చి రైల్వే, యన్ హైవే,ఆక్వా ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి సంబంధించి రూ. 95.52 కోట్లతో సూర్యలంక బీచ్ ప్రాంతంలో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ తో దేశం రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావంతో గ్రామీణ, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే రోడ్లు కొంతమేరకు దెబ్బ తినడం జరిగిందని, వాటిని కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

బాపట్ల మండలం, గుడిపూడి గ్రామం నుండి కర్లపాలెం కు వెళ్లే రోడ్డుకు సంబంధించి రెండు కోట్లు నాబార్డు నిధులతో మూడు కిలో మీటర్లు రోడ్డు నిర్మాణాల పనులు రెండు నెలలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఏత్తూరు గుడిపూడి, యత్రావారి పాలెం, కర్లపాలెం గ్రామస్తులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రగతి పథం లో నడిపించడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నాయకత్వంలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యం పి సహకారంతో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రగతిలో రహదారులు చాలా కీలకమన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో రోడ్లు నిర్మాణాలకు సంబంధించి రోడ్లు భవనాల శాఖ మంత్రి గారితో మాట్లాడి రూ. 14.75 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల నాబార్డు నిధులతో గుడిపూడి, యత్రావారి పాలెంవరకు తారు రోడ్డు నిర్మాణ పనులు రెండు నెలలు పూర్తవుతాయని, ఈ రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంత రైతులకు ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో గ్రామీణ ఆర్ అండ్ బి రోడ్లు కొంతవరకు





దెబ్బతినడం జరిగిందని వాటిని కూడా రాబోయే వేసవి లోగా పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు కాంట్రాక్టర్లకు సహకరించాలని, అప్పుడే నిర్మాణా పనులు సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీ గారి కృషితో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి 95.52 కోట్లు నిధులు రావడం జరిగిందని తెలిపారు. ఎంపీ గ్రాంట్ నుండి ఎక్కువ నిధులు బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి అందజేయాలని ఈ సందర్భంగా ఎంపీ గారికి సూచించారు.

# రోడ్లపై ఆవులు ,ఎద్దులు సంచరిస్తే సహించం



**గుంటూరు నవంబర్ 7 (లక్ష్యం న్యూస్)**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లపై ఎద్దులు ,ఆవులు సంచరిస్తే తీవ్ర చర్యలు ఖాయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. వచ్చే సోమవారం నుండి రోడ్లపై పశువులు సంచరిస్తే, మున్సిపల్ కార్పొరేషన్ ఆధీనంలోని గోశాలకు తరలిస్తామన్నారు. అందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దాంతోపాటు పశువుల యజమానులకు భారీ అపరాధ రుసుము విధించి వసూలు చేస్తామని ప్రకటించారు.. ఈ నేపథ్యంలో ఇకపై ప్రతి యజమాని ఆవులు ,ఎద్దులు, బర్రెలు రోడ్లపై సంచరించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. రోడ్లపై పశువులు సంచరిస్తే ప్రజలు, మున్సిపల్ కార్పొరేషన్ కాల్ సెంటర్ నంబర్ 08632345103కు ఫిర్యాదు చేయాలని కోరారు.పశువుల సంచారంతో రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేకసార్లు పశువుల యజమానులకు హెచ్చరికలు జారీ చేసిన ,పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఇకపై పశువులు రోడ్లపై కనిపిస్తే తమ బృందాలు గోశాలకు తరలిస్తాయని చెప్పారు. అలాగే సంబంధిత పశు యజమానులకు జరిమానా తప్పదని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. ఈప్పటికైనా యజమానులు రోడ్లపై పశువులు సంచరించకుండా పూర్తి అప్రమత్తతో ఉండాలని కోరారు.

# నందిగామలో ట్రాఫిక్ నియంత్రణలో

## ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ పోలీస్ సిబ్బంది




ట్రాఫిక్ నిర్వహణ మరియు భద్రత: ట్రాఫిక్‌లి లిపోలీసులు ట్రాఫిక్ నియమాలను అమలు చేయడంప్రజలు రోడ్డు నియమాలను పాటించేలా చూడటం, మరియు రోడ్లను సురక్షితంగా ఉంచడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తారు

- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు
- ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడానికి మరియు ట్రాఫిక్ సజావుగా సాగేలా చేయడానికి కొత్త ఆలోచనలను ప్లాన్ చేయడం
- ప్రమాదాల నివారణ
- రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడం మరియు విలువైన మానవ ప్రాణాలను కాపాడటం

**నందిగామ, నవంబర్ 7,లక్ష్యం న్యూస్**

నందిగామ లో ఎండ అనగా వాన అనగాచలి అనగా ఎప్పుడు రోడ్డుమీద ఉండి ట్రాఫిక్ కంట్రోల్ చేసేది ట్రాఫిక్ పోలీస్ ప్రజా ప్రాణాలకు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా నందిగామ పట్టణ పరిసర ప్రాంతాలలో గత మూడు సంవత్సరాల నుండి రోడ్డు ప్రమాదాల నివారణలో ముఖ్య పాత్ర పోషించిన ట్రాఫిక్ పోలీస్ ఎస్సై నరేష్ మరియు సిబ్బందినందిగామలో ట్రాఫిక్ అత్యంత రద్దీగా ఉండే పరిసర ప్రాంతాల్లో మరి ముఖ్యంగా గాంధీ సెంటర్ సీఎం రోడ్డు రైతు పేట గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు కొత్త బస్టాండ్ రోడ్ పాత బస్టాండ్, మరియు అనాసాగరం వరకు ట్రాఫిక్ నియంత్రణలో అహర్నిశలు కృషి చేస్తూ ట్రాఫిక్ ని ప్రజా రవాణాకు ఏ విధమైనటువంటి అంతరాయం లేకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిధులు నిర్వహించిన నందిగామ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

# పెసర, మినుము, పత్తి రైతులను ఆదుకుంటాం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.







**నవంబర్ 7 లక్ష్యం న్యూస్**

పెసర రైతుల సమస్య కొనుగోలు గురించి ఉన్నతాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సౌమ్య నందిగామ ,కంచికచర్ల మండలాల్లోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు...ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ:రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉన్న పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే అన్నారు.ముఖ్యంగా దళారులకు పత్తిని విక్రయించి రైతులు మోసపోవద్దని ఎమ్మెల్యే సౌమ్య సూచించారు...పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు...పెసలు, మినుములు రైతుల గురించి అసెంబ్లీలో కూడా విన్నవించాను...నందిగామ నియోజకవర్గంలో కంచికచర్ల,వీరులపాడు మండలాల్లో పెసర, మినుము పంట ఎక్కువగా పండించారు దాదాపు 3000 క్వింటాలు పైన నిల్వలు ఉన్నాయి...పెసర,మినప పంట వచ్చి మూడు నెలల దాటింది పంట పురుగు పడుతుంది చాలా బాధ ఉంది కేంద్ర ప్రభుత్వం పరిస్థితి అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు..

# రేపు మాచర్లలో ఘనంగా రక్తదాన శిబిరం

మాచర్ల: (లక్ష్యం న్యూస్)



శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సత్యసాయి సేవా సమితి మరియు సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సిద్ధమవుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా, ఈ నెల 9వ తారీఖు (రేపు ఆదివారం) నాడు మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో ఉన్న శ్రీ సత్యసాయి సామాజిక సేవా ఆరోగ్య కేంద్రంలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు.సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంశ్రీ సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, మరియు శ్రీ సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపల్ వై. రమాదేవి శుక్రవారం సత్యసాయి విద్యా విహార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వారు మాట్లాడుతూ... సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సులు, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.రక్తదాతలు పాల్గొని విజయవంతం చేయాలిరేపు (ఆదివారం) జరగబోవు రక్తదాన శిబిరం అత్యంత ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటిగా పేర్కొన్నారు. దాతలందరూ ఉదారంగా ముందుకు వచ్చి, ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా ప్రజలను కోరారు. దానం చేసిన రక్తం ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతుందని వారు తెలియజేశారు

## భారతీయుల ఐక్యతా రాగం

# వందేమాతరం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా






**నరసరావుపేట నవంబరు 07 (లక్ష్యం న్యూస్)::**

వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో భారతీయుల ఐక్యతా రాగం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. దేశం కోసం మనమేదైనా చేయాలి, మన బాధ్యతలు మనం నిర్వర్తించాలి అనే భావనను వందేమాతరం తీసుకువస్తుందన్నారు. ప్రపంచ కప్ లాంటి పోటీల్లో అభిమానులు అందరూ ఏకకాలంలో వందేమాతరం పాడటం ద్వారా మన దేశ క్రీడాకారులకు మద్దతు తెలుపుతారన్నారు. స్థానిక శ్రీ సుబ్బరాయ %д% నారాయణ కళాశాల నందు వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం పూర్తి గీతాలాపన, జాతీయ జెండాతో మారథాన్ లలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ జనగణమన మన జాతీయ గీతం అయితే వందేమాతరం మన ప్రార్థనా జాతీయ గేయం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో

## రాష్ట్ర ఖాతాలో అవినీతి జమ.. అభివృద్ధి మమా. :

## మాజీమంత్రి ప్రత్తిపాటి



– రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి : ప్రత్తిపాటి.

– ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. : ప్రత్తిపాటి.

–వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమల పలాయనం జగన్ ఘనతలే : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 7 లక్ష్యం న్యూస్**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఖాతాలో అంతులేని అవినీతి, అప్రతిష్ట జమ అయితే.. అభివృద్ధి మమా అన్న విధంగా జరిగింది. ఆయనకు, వైసీపీనేతలకు తమ ఖాతాల్లో అంతులేని అవినీతి సంపద జమైతే, రాష్ట్రానికి, ప్రజలకు మాత్రం ఎప్పటికీ పూడ్చలేని భారీనష్టం జరిగింది. ప్రజాసంక్షేమం నేతిబీరలో నెయ్యి చందంగా అమలైంది. ఐదేళ్లలో నూరేళ్లకు సరిపడా నష్టాన్ని, విధ్వంసాన్ని రాష్ట్రానికి ప్రజలకు కానుకగా ఇచ్చిన క్రెడిట్ జగన్ కే సాధ్యమైంది. క్రెడిట్ చోరీ గురించి జగన్ మాట్లాడుతుంటే ప్రజలతో పాటు వైసీపీశ్రేణులే నివ్వెరపోతున్నాయి. తండ్రి పాలనలో లక్షలకోట్లు కొల్లగొట్టిన బడా చోర్.. క్రెడిట్ చోరీ అంటుంటే ప్రజలు నివ్వెరపోతున్నారు. అంగుళం భూమి.. అరపైసా నిధులు ఇవ్వకుండా విమానాశ్రయాలు, పోర్టులు నిర్మించడం కలల సామ్రాజ్యంలోనే సాధ్యమవుతుందని, డెవలప్ మెంట్ అంటే 16 నెలల జైల్ ట్రీట్మెంట్, పదితరాలకు సరిపడా ప్రజాధనం సెటిల్మెంట్ కాదనే వాస్తవాన్ని జగన్ గ్రహిస్తే మంచిది..

**నూరేళ్లకు సరిపడా నష్టమే జగన్ చేసిన అభివృద్ధి**

ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి నూరేళ్లకు సరిపోయే నష్టమే జగన్ చేసిన అభివృద్ధి. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ ధాటికి పరిశ్రమల పలాయనం జగన్ ఖ్యాతే. స్వప్రయోజనాలు పణంగా పెట్టి పొరుగు రాష్ట్ర నాయకులతో ములాఖత్ లు..ఏపీ సాగునీటి ప్రాజెక్టుల తాకట్లు జగన్ చలవే.

నా.. నా అంటూ నమ్మిన ఎస్సీ,ఎస్టీల నోట్లో మట్టి కొట్టి. బీసీలు, మైనారిటీల బతుకుల్లో నిప్పులు పోయడం జగన్ గొప్పతనమే రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి. ఎన్నికల ఫలితాల తర్వాత నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు అన్యాయం చేశారని, బటన్ నొక్కుడుతో అందించిన డీబీటీ సాయం ఏమైందంటూ గుండెలు బాదుకుంది జగన్ కాదా?

**చంద్రబాబుకు, ప్రభుత్వానికి మంచిపేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ మాట్లాడుతున్నాడు**

గూగుల్ డేటా సెంటర్ తో రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని తన అవినీతి మీడియాలో, పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయించింది జగన్ కాదా? డేటాకు మైండ్ అప్లై చేస్తే ఏఐ అవుతుందన్నప్పుడే జగన్ కు దూరంగా ఉండాలని వైసీపీనేతలు, ప్రజలు గ్రహించారు. మొక్కుబడిగా చేపట్టిన 'అన్నదాతలకు అండగా' షో అట్టర్ ఫ్లాప్ అయినా, పెయిడ్ ఆర్టిస్టుల ప్రదర్శన నీరుగారినా జగన్ మతిభ్రమణానికి బ్రేకులు పడలేదని, చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ సోయి లేకుండా మాట్లాడుతున్నాడని సొంతపార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. అనుకూల మీడియాతో, పార్టీ కార్యక్రమాల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప, అసెంబ్లీకి వచ్చి నోరు తెరిచే ధైర్యం జగన్ కు లేదని ప్రజలకు అర్థమైంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# బాపట్ల లో వైభవంగా వందేమాతరం150 వసంతాల వేడుకలు

**బాపట్ల నవంబర్ 7(లక్ష్యం న్యూస్)**

బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం 150 వసంతాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం వందేమాతర జాతీయ గీతాలపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బంకించంద్ర చటర్జీ ద్వారా సంస్కృత భాషలో సాధారణ గీతంగా రచింపబడిన వందేమాతర గేయం 07 నవంబర్ 1875 వ సంవత్సరంలో ప్రచురింపబడి, స్వాతంత్ర్య సమరంలో రణనినాధంగా మారి ప్రతి భారతీయుడు ఆలపించటం ద్వారా బ్రిటిష్ వారిని భారతదేశం నుండి పారద్రోలాటంలో ప్రముఖ పాత్ర వందేమాతరానికే దక్కుతుంది అనటంలో ఎలాంటి సందేహమూ లేదు అని తెలియ జేశారు. స్వాతంత్ర్య





సమరంలో రణనినాదంగా ఉపయోగపడిన వందేమాతర గేయాన్ని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జాతీయ గీతంగా గుర్తించటం సంతోష దాయకం అని అన్నారు. దేశ భక్తికి సంబంధించిన అన్ని విషయాలలో మాజీ సైనికులు ప్రముఖ పాత్ర పోషించటంలో భాగంగా ఈరోజు కూడా 150 వసంతాల వందేమాతర వేడుకలు మాజీ సైనికుల ఆధ్వర్యంలో జరుపుకోవటం ఆనంద దాయకం అని తెలియ జేశారు. వందేమాతరం గేయాన్ని ప్రచురించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు తో పాటు భారతీయులు అందరికి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర శుభా కాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, కోకి ధర్మా రెడ్డి

# ఏన్ జి రంగా 125 జయంతి సందర్భంగా ఆచార్య ఎన్ జి.రంగా విగ్రహానికి

## పూలమాలలు వేసిన యం పి,ఎమ్మెల్యే

**బాపట్ల నవంబర్ 7( లక్ష్యం న్యూస్)**

ఏన్ జి రంగా రైతుల కోసం చేసిన సేవలు అమూల్యమైనవైని బాపట్ల పార్లమెంటు సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఏన్ జి రంగా 125 జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలసి బాపట్ల మండలం అప్పికట్ల గ్రామం నందు యన్ జి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, యం పి. ఈ సందర్భంగా ఎంపీ మీడియా తో మాట్లాడుతూ 1900 నవంబర్ 7 నిండ్రబ్రోలు గ్రామంలో జన్మించారు.బాపట్ల పార్లమెంట్ మరియు శాసన సభ్యులు గా ఎంజీ రంగా పనిచేయడం జరిగిందని తెలిపారు, లోక్ సభ,రాజ్యసభ లలో ఒక గొప్ప యం పి గా ఉన్నారని తెలిపారు. మహ్మత గాంధీతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకులపై పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. ఆచార్య ఎన్ జి.రంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,పార్లమెంట్ సభ్యుడు మరియు రైతు నాయకుడు, రైతు ఉద్యమపితమహుడుగా ప్రసిద్ధి చెందారు. రైతులకు రంగా చేసిన సేవల గుర్తు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ప్రభుత్వం యన్ జి రంగా పేరుతో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరుగిందని తెలిపారు.

# వందేమాతర గీతం 150 సంవత్సరాలు

## ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు

చిలకలూరిపేట నవంబర్ 7 లక్ష్యం న్యూస్

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ ఆదేశాలతో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సూచనలతో వందేమాతరం గీతం రచించి150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణం లోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్ ఆవరణలో ప్రధాన ఉపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు నేతృత్వంలో వందేమాతర గీతం 150వ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న వక్తలు





వందేమాతర గీతం స్వతంత్ర ఉద్యమంలో స్ఫూర్తినిచ్చిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎస్ సి ఎస్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షులు కోటా పవన్ కుమార్ గాంధీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు ఈశ్వర్ రంజిత్, జిల్లా కార్యదర్శి గట్టా హేమ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు వరికూటి నాగేశ్వరరావు పట్టణ ఉపాధ్యక్షులు నరవరియ హనుమాన్ సింగ్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాల భాస్కరరావు చిలకలూరిపేట మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్రశాల శివాలయం అభివృద్ధికి ఇది తొలి అడుగు

**-చారితాత్మక సంపద గర్వకారణం ..!**

**- ప్రాచీన వైభవాన్ని పరిరక్షించడం మన బాధ్యత..!**

**-మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల ఇంచార్జ్ /రెంటచింతల : సెప్టెంబర్ 07 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )**

మాచర్ల నియోజకవర్గంలో కొలువుదీరిన చారిత్రాత్మక సంపద పల్నాడుకే గర్వకారణమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సత్రశాలలో కొలువుదీరిన శ్రీ గంగాభ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థాన అభివృద్ధికి ఎండోమెంట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఆయన సమీక్షించారు. ముందుగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని 7వ వార్షిక కార్తీక మాస అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.., పల్నాడులో అతి ప్రాచీన పురాతన వైభవం మాచర్ల నియోజకవర్గంలో ఉందన్నారు. ఎత్తిపోతల రంగనాయక, దత్తాత్రేయ స్వామి వార్ల ఆలయం, మాచర్ల చెన్నకేశవ స్వామి వారి ఆలయం, నాగార్జున సాగర్ భౌద్ధధామం, కారంపూడి వీర్ల దేవాలయం, అడిగొప్పల శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయాల అభివృద్ధికి, పూర్వ ప్రాభవానికి మనం కట్టుబడి ఉండాలని కోరారు. ఈ చారిత్రాత్మక ప్రాదేశాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపగా.., ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు కేటాయించి, పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రాచీన వైభవాన్ని పరిరక్షించడం మన బాధ్యత..! త్రేతాయుగం నాటి అతి ప్రాచీన సత్రశాల శివాలయాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత అని ఎమ్మెల్యే జూలకంటి









వివరించారు. ఆలయంలో వాస్తు దోషాలు, ప్రాంగణంలోని పలు ఉపాలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటన్నింటిని పునరుద్దరించాలన్నారు. ఆలయాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. సీఎం చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఎండోమెంట్ ఇంజనీరింగ్ అధికారులను సత్రశాలకు పంపారని, త్వరలో నివేదికలు తయారు చేసి, ప్రభుత్వానికి పంపుతామన్నారు. అలానే గర్భాలయంలోని మూలవిరాట్ మినహాయించి తదితర అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇంజనీరింగ్ విభాగం డీఈ శ్రీనివాస్, స్తపతి శ్రీనివాసరావు, ఏఈ జగదీశ్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు అబ్బిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గోగుల వెంకటరామిరెడ్డి, సుమంత్ రెడ్డి, ప్రభురాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి వీరుల మహోత్సవం జిల్లా ఉత్సవం

# - గోడపత్రులను ఆవిష్కరించిన జూలకంటి

**మాచర్ల ఇంచార్జ్ / రెంటచింతల : నవంబర్ 07 శుక్రవారం ( లక్ష్యం న్యూస్)**

కారంపూడి వీరుల మహోత్సవాన్ని జిల్లా ఉత్సవంగా జరిపించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని, అధికారులు, కూటమి పార్టీల నేతలు తిరునాళ్లను అద్బుతంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సత్రశాల శివాలయంలో కారంపూడి వీర్ల మహోత్సవానికి సంబంధించిన గోడప్రతులను ఎమ్మెల్యే అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. వీర్ల మహోత్సవానికి దేశ వ్యాప్తంగా వీరాచారవంతులు తరలివస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును పర్యవేక్షించాలని అధికారులు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి వీరాచార పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్, సీఐ శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు





ప్రజాదర్బార్ లో అర్జీల సేకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు నవంబర్ 7(బాపట్ల జిల్లా)లక్ష్యం న్యూస్ : మొంధా తుఫాను కారణంగా రైతులు పంట నష్టపోతే వ్యవసాయ శాఖ అధికారులకు పంటలను పరిశీలించే తీరిక లేదా అంటూ వ్యవసాయ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందబాబు ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు మొంధా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన తమ పంటలను నష్టపరిహారం జాబితాలో రాయలేదంటూ బలిజేపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా దీనిపై ఎమ్మెల్యే ఆనందబాబు వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, వేమూరు మండలం నుండి నష్ట పరిహారం లేదంటూ రిపోర్టులు ఎలా పంపారని మీరు క్రింది స్థాయిలో అంతమంది సిబ్బంది ఉండి పంటలను ఎందుకు పరిశీలన చేయలేదని ప్రశ్నించారు, దీనిపై కలెక్టర్ కు ప్రియా చేస్తానని హెచ్చరించారు, అదేవిధంగా రెవెన్యూపరమైన సమస్యలు గురించి కొందరు ఫిర్యాదు చేయగా అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ప్రశ్నించి ఆ సమస్య పరిష్కారం చేయాలంటూ అధికారులు ఆదేశించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం పొందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచించు ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు, నియోజకవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే రీతిలో పనిచేయడం జరుగుతుందన్నారు, ముఖ్యంగా రెవెన్యూపరమైన విషయాలలో గత ప్రభుత్వంలో ఏర్పడినటువంటి తప్పిదాల కారణంగా కొన్ని పనులు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి వాటిని కూడా అసత్రమై పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు, ముందుగా వందేమాతరం జాతీయ గీతం రచించబడి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రజాదర్బార్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, వైస్ చైర్మన్ అని శెట్టి కిషోర్, తాసిల్దార్ సుశీల, ఎంపీడీవో రవికుమార్, సిఐ రామాంజనేయులు, ఏపీఎం శోభన్, ఏవో ప్రేమ్ సాగర్, వివిధ శాఖల అధికారులు, సివి ఏపీ యూనిట్ సభ్యులు, పెరవలి వరహాపురం సొసైటీల అధ్యక్షులు ఉక్కుర్తి నాగేశ్వరరావు, బుల్లి ముంత నాగ కుమార్,పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# జిల్లాకు వస్తున్న కేంద్ర కమిటీకి

## రూట్ మ్యాప్ తయారు చేయాలి: ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి



**బాపట్ల నవంబర్ 7(లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాల సందర్శన, నష్టాల అంచనా పై కేంద్ర కమిటీ బాపట్ల విచ్చేయు సందర్భంగా రూట్ మ్యాప్ తయారు చేయాలని రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి శుక్రవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో జూమ్ సమావేశం నిర్వహించారు. బాపట్ల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటలు, రోడ్లు,బ్రిడ్జిలను సందర్శించి నష్టాల అంచనా వేయుటకు ఈ నెల 10 వ తేదీనా కేంద్ర కమిటీ జిల్లా పర్యటనకు విచ్చేయుచున్నారని రెవెన్యూ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటలు, రోడ్లు,బ్రిడ్జిలకు సంబంధించి ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని, కేంద్ర బృందం పర్యటనకు రూట్ మ్యాప్ తయారుచేయాలన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల, ప్రకాశం జిల్లాలలో దెబ్బతిన్న వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటలు, రోడ్లు,బ్రిడ్జిలకు సంబంధించి ఛాయా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.బాపట్ల జిల్లాకు సంబంధించి చీరాల బీచ్ రోడ్ లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్లు, ఇళ్ళు, చీరాల, చినగంజంలో దెబ్బతిన్న వరి పొలాల సందర్శనకు రూట్ మ్యాప్ తయారు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల,చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,చంద్రశేఖర్ మరియు అన్ని మండల తాహసిల్దార్లు పాల్గొన్నారు

# విపత్తులలో రక్షించే యోధులు - మంత్రి పార్థసారథి



శంకుస్థాపన అనంతరం సభలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

**బాపట్ల , నవంబర్ 7 (లక్ష్యం న్యూస్):**

తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడే అగ్నిమాపక శాఖ సిబ్బంది యోధులేనని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చీరాల పట్టణం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రూ.రెండు కోట్లతో నిర్మించనున్న విపత్తుల నిర్వహణ అగ్నిమాపక కేంద్రం కార్యాలయం నిర్మాణానికి మంత్రి శుక్రవారం భూమి పూజ చేశారు. నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు ప్రసంగించారు.విపత్తు సమయాలలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని మంత్రి చెప్పారు. మొంథా తుపాను ప్రభావం దాటికి దెబ్బతిన్న ప్రాంతాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది రాత్రి పగలు కష్టపడి విశేషంగా సేవలందించారన్నారు. సాధారణ ప్రజలు ఎవరూ చేరుకోలేని ప్రమాదకర ప్రాంతాలలోకి వెళ్లి ప్రజలను రక్షించారన్నారు. గుండ్లకమ్మ నది ఉదృతి ప్రవాహంతో వరదలో చిక్కుకుపోయిన వారిని సైతం కాపాడి ప్రాణాలు రక్షించారన్నారు. విపత్తు పరిస్థితులలోను అగ్నిమాపక సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని మంత్రి చెప్పారు. అగ్నిమాపక కేంద్రాలు ప్రతి నియోజకవర్గంలోనూ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అపార నష్టాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అలాంటి అగ్నిమాపక కేంద్రానికి అధునాతన హంగులతో కార్యాలయాన్ని నిర్మించడం సంతోషదాయకమన్నారువందేమాతరం గీతానికి ఒకటిన్నర శతాబ్దం పూర్తి కావడం సంతోషదాయకమని మంత్రి తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను చైతన్యపరిచి, స్ఫూర్తి నింపడంలో గేయం కీలకపాత్ర పోషించిందన్నారు. ప్రజలలో స్ఫూర్తి నింపిన గీతాన్ని నేటి యువతరానికి నేర్పాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకు పాఠశాలలన్నింటిలో వందేమాతరం గీతాన్ని ప్రతిరోజు పాడించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన గీతాలలో వందేమాతర గేయం ఒకటి అని వివరించారు. మొంథా తుపానులో అగ్నిమాపక శాఖ పగలు రాత్రి తేడా లేకుండా మంచి సేవలందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. తుఫాను ప్రభావం దాటికి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా తీసుకున్న సహాయక చర్యల్లో అగ్నిమాపక శాఖ సిబ్బంది యోధులు మాదిరిగా పనిచేశారని ప్రశంసించారు. వారి కొరకు రూ. రెండు కోట్ల నిధులతో అగ్నిమాపక శాఖ కార్యాలయం భవనం నిర్మించుకోవడం సంతోషదాయకమన్నారు. తుపాను సమయంలో మంత్రులు, శాసనసభ్యులు విస్తృతంగా పర్యటించి ప్రజల సంక్షేమం కొరకు విశేషంగా కృషి చేశారన్నారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిలో గీతాన్ని ఆలపిస్తామని ప్రకటించారు. డబుల్ ఇంజన్ సర్కారీ పాలనలో బాపట్ల జిల్లా అభివృద్ధి పట్టాలపై పయనిస్తుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.6,600 కోట్ల నిధులు



మంజూరు చేయించామన్నారు. అభివృద్ధి పనులు మొదలయ్యాయన్నారు. విపత్తు సమయంలో అగ్నిమాపక శాఖ సేవలు అభినందనీయం అన్నారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించి అధునాతన హంగులతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరు ఆలపించాలని, ఎప్పటికీ విస్మరించరాదని కోరారు. ఆచార్య ఎన్ జి రంగా రైతుల కోసం చేసిన ఉద్యమాలు, సేవలు మరువలేనివన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో చీరాల నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య తెలిపారు. తుపాను విపత్తు సమయాలలో అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. వారి కొరకు అధునాతన హంగులతో ప్రభుత్వ భవనాన్ని నిర్మించడం సంతోషదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అడుగులు ముందుకు వేస్తోందన్నారు. చీరాలను అభివృద్ధి చేయడంలో అధికారులు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు సొంత భవనాలు ఉండాలని ప్రభుత్వం వడివడిగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ ప్రాంతీయ అధికారి ఎంఎ జిలాని, ఆర్డీవో టి.చంద్రశేఖర్, డివిజనల్ అధికారి వినయ్ కుమార్, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ సజ్జా హేమలత, చీరాల పురపాలక సంఘం చైర్మన్ ఎం సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లతో జాతీయ గీతం వందేమాతరం ఆలపించిన రోడ్డు సేఫ్టీ ఎన్జీవో ప్రెసిడెంట్ ఆర్కే దుర్గ పద్మజ




**నరసరావుపేట నవంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

జాతీయ గీతం వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ యొక్క వందేమాతర గీతాన్ని ఆలపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మీదటే ముఖ్యంగా డ్రైవర్లతో ఈ యొక్క వందేమాతర గీతాన్ని ఆలపి%శీ%చటం జరిగిందని రోడ్డు సేఫ్టీ ఎన్జీవో సమస్త రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ కనకదుర్గ పద్మజ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఈ యొక్క వందేమాతర గీతాన్ని పల్నాడు జిల్లా కేంద్రం లో ట్రాన్స్పోర్ట్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ కేంద్రం అయిన రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ నందు డ్రైవర్లతో ఆలపించడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శిక్షణ సంస్థ డ్రైవర్లు వీర రాఘవయ్య, నజీర్, పూర్ణ, కోటేశ్వరరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద బాబు

## - ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం



**నరసరావుపేట నవంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**

ఏపీలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని వివిధ మతాలకు సంబంధించిన స్మశాన వాటికలను పరిశీలించారు. గుంటూరు రోడ్డుపై ఉన్న స్వర్గపురి, రావిపాడు రోడ్డుపై ఉన్న స్వర్గపురి-2, ముస్లిం కబరస్థాన్, క్రిస్టియన్ సమాధుల తోటలను సందర్శించి, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా క్రిస్టియన్ సమాధుల తోటలో తుఫాను కారణంగా వర్షపు నీరు సమాధుల్లోకి చేరినట్లు గుర్తించారు. ఇది అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ బ్లాక్ అవడం వల్ల ఏర్పడిన సమస్య అని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుఫాను కారణంగా నరసరావుపేటలో 36 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. దీంతో పట్టణంలోని ప్రధాన డ్రైన్లు చెత్తాచెదారంతో బ్లాక్ అయ్యాయని వివరించారు. మున్సిపాలిటీ సిబ్బంది త్వరితగతిన చర్యలు చేపట్టి శుభ్రం చేస్తున్నారని అన్నారు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ చూపలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 17 నెలలుగా అభివృద్ధి పనులను విస్తృతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో స్థానికులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వివిఐటియు బాలోత్సవ్ 2025






**పెదకాకాని,నవంబర్ 7. లక్ష్యం న్యూస్:**

ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటియు బాలోత్సవ్ 2025 వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. పదిహేను వేలకు పైగా పోటీదారులతో ప్రారంభమైన బాలోత్సవ్ 20 అంశాలు 61 విభాగాలలో మూడు రోజులపాటు 32 వేదికలపై వేడుకగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ కె. మధుమూర్తి, ఎ.పి.ఎస్.ఆర్.టి. అధ్యక్షుడు డా కె. రవి కుమార్ వేమూరి, ఈనాడు సంపాదకులు ఎమ్. నాగేశ్వరరావు, వివిఐటి ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ విశిష్ట అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. వివిఐటి ఛాన్సలర్ నాసిరెడ్డి విద్యాసాగర్, మండలి బుద్ధప్రసాద్, అతిథులు గంట మ్రోగించి పోటీలను మొదలుపెట్టారు. ఈసందర్భంగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవ్ ద్వారా చిన్నారులలో%యి% సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేస్తున్న వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ కృషిని కొనియాడారు. మనజాతి గొప్పతనాన్ని భాష ప్రాభవాన్ని సంస్కృతిక విశిష్టతను బావితరాల ద్వారా చిరకాలం నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈబాలోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. కళలపట్ల అభిరుచి ఆసక్తి గల చిన్నారులను ప్రోత్సహిస్తే జాతి సంస్కృతికి ఎటువంటి డొకా ఉండదని అన్నారు. దేశం గర్వించదగ్గ అద్భుతమైన కళాకారులుగా బాలోత్సవ్ పాల్గొనే చిన్నారులు రూపాంతరం చెందుతారన్న అభిప్రాయం వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె. మధుమూర్తి మాట్లాడుతూ చదువుతోపాటు ఉన్నత శిఖరాలు చేర్చటానికి కళలు దోహదపడతాయని, బాలోత్సవ్ వంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులలో స్నేహ భావం పెంపొందుతున్నదని సమాజం, సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఎ.పి.ఎస్.ఆర్.బి.అధ్యక్షుడు డా కె. రవి కుమార్ వేమూరి మాట్లాడుతూ చిన్న వయస్సులో కళలపట్ల ఆసక్తి కలిగి ఉండటం మంచిదని ఈతరం చిన్నారులు అన్ని రంగాలలో వారి ప్రతిభను ప్రదర్శించటం మంచి పరిణామమని అన్నారు. వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా ఉంటే అందరం ఆనందంగా ఉంటారని చేసే పని సంతోషంగా చేస్తే విజయం తప్పక వరిస్తున్నదని అని అన్నారు. మూడు రోజులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొని మధురానుభూతులు పొందాలని అన్నారు. ఈనాడు సంపాదకులు ఎమ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలోత్సవం అంటే చిన్నారులకు వేడుకని గెలుపు ఓటములకన్న ఈవేడుకలో పాల్గొనటం ముఖ్యమని ఈ అనుభూతులు చిన్నారులకు జీవితం అంతా గుర్తుంటాయని అన్నారు. పిల్లలు దేశసంపద అని మంచి పిల్లలతో మంచి దేశం తయారవుతుందని తెలిపారు.

# వందేమాతర గీతాలాపన



**తెనాలి నవంబరు07(లక్ష్యంన్యూస్)** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నసందర్భాన్ని పురస్కరించుకొని, కేంద్రప్రభుత్వం నేటి నుండి నవంబరు7వ తేదీ2026 వరకు సంవత్సర కాలం పాటు జాతీయ ఉత్సవాలు జరుపుటకు తీసుకున్న నిర్ణయంలో భాగంగా శుక్రవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నందు పురపాలక సిబ్బంది వందేమాతరం గీతం ఆలాపించారు.అలాగేవందేమాతరం గీతం వ్రాసి 150 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా పట్టణంలోని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక, పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంత ఉమాకాంత్, పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందెబాలచంద్రమౌళి, సిబ్బందితో కలిసి భారత ప్రధానమంత్రి ఆదేశాను సారం వందేమాతర గీతాలాపనను ఏకకంఠంతో ఆలపించడంజరిగినది.

# ఆచార్య ఎన్ జీ రంగాకు భారతరత్న ఇవ్వాలి...




మంగళగిరి నవంబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి):పెదవడ్లపూడి రామాలయం సెంటర్లోని ఆచార్య ఎన్ జీ రంగా విగ్రహం వద్ద గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం భారత స్వాతంత్ర్య సమరయోధులు, పద్మ విభూషణ్ ఆచార్య ఎన్ జీ రంగా 125వ జయంతి వేడుకలు జరిగాయి. ఆచార్య రంగా విగ్రహానికి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, వివిధ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నే మాట్లాడారు. వ్యవసాయం, రైతుల గురించి ఎన్నో పోరాటాలు చేసిన ఉన్నత భావాలు గల మహోన్నత వ్యక్తి అన్నారు. పెదవడ్లపూడికి ఎన్జీ రంగాకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గ్రామంలో మాగాణి సాగు లేని సమయంలో ఆయన చొరవతో హై లెవెల్ ఛానల్ వచ్చిందని, ఆనాటి నుండి మాగాణి పంటలు కూడా రావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనబడిందన్నారు. భారత రైతాంగ ఉద్యమపిత గా పిలుచుకునే ఆచార్య రంగా భారతరత్న అవార్డుకు అర్హులన్నారు. బ్రతికి ఉండగానే ప్రజలు ఆయన విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు. గొప్ప భారత స్వాతంత్ర్య సమరయోధులు, రైతు బాంధవుడైన ఎన్జీ రంగాకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అన్నే నంద కిషోర్, బోయపాటి రమేష్, యేళ్ళ శివరామయ్య, సూదనగుంట కోటయ్య, యేళ్ల రత్న గోపాల్, శంకర్, గడ్డిపాటి సాంబశివరావు, మోద్దుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం ,8-11-2025

# క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ



**తెనాలి నవంబర్07(లక్ష్యంన్యూస్)**
నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక నవంబర్7 వ తేదీ శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని భారత దేశవ్యాప్తంగా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం క్యాన్సర్ పై ప్రజలలో అవగాహన కల్పించడం, సెమినార్లు నిర్వహించడం స్క్రీనింగ్ పరీక్షలు చేయటం వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స కార్యక్రమాలు చేపట్టటం వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశంలో క్యాన్సర్ యొక్క భారాన్ని తగ్గించాలని తద్వారా క్యాన్సర్ మరణాలను అరికట్టాలని తెలియజేశారు. భారత దేశంలో ప్రతి ఏటా సుమారు 7 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని, ఇందులో రెండింత 3వంతులు కేసులు నయం చేయలేని స్థితిలో ఉంటున్నాయని తెలిపారు. దీనికి కారణం సకాలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన లేకపోవడమే ప్రధాన కారణంగా తెలిపారు. ముఖ్యంగా 60 శాతం కేసులు 35 నుండి 65 సంవత్సరాల లోపు వయసుగల వారిలో క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని తెలిపారు. 1995నుండి2025 సంవత్సరాల మధ్య కాలంలో పొగాకు సంబంధిత క్యాన్సర్ కేసులు ఏడు రెట్లు పెరిగాయని తెలిపారు.క్యాన్సర్ రాకుండా ఉండేందుకే పొగాకు వినియోగాన్ని మద్యపాన్ని వినియోగాన్ని తగ్గించటం పండ్లు కాయ కూరగాయలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం శారీరక శ్రమ చేయడం అతినీలలోహిత కిరణాలకు గురికాకుండా చూసుకొనటం, సకాలంలో స్క్రీనింగ్ చేయించుకొని వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స చేయించుకుని,ఈ వ్యాధుల ద్వారా కలిగే మరణాలను అరికట్టవచ్చునని తెలిపారు. అనంతరం క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ పట్టణఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు చింతల ప్రసన్న పుష్పలత,బండారు మల్లేశ్వరరావు, దీపాల శ్రీనివాసరావు ,ఆరోగ్య కార్యకర్తలు మున్నంగి రత్నాకరరావు, షేక్ రషీద్,షేక్ నవీద్, సయ్యద్ కరిముల్లా,సంకాశరత్ బాబు,దీపాల శ్రీనివాసరావు, ఆలా వేణుగోపాలరావు, లెప్రసోసైటీ సూపర్వైజర్ రమణ,క్షయ నివారణ విభాగ పర్యవేక్షకులు రవి కుమార్, వార్డు హెల్త్ సెక్రటరీలు జంషడ్ బేగం, అక్కమ్మ, సుమతి, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ క్యాన్సర్ అవగాహన దినోత్సవం ర్యాలీ

**ర్యాలీని ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు**



**నరసరావుపేట నవంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**
జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ కార్యాలయం ఆధ్వర్యంలో నరసరావుపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. ఇందుకోసం రకరకాల స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అందరూ రెగ్యులర్‌గా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు తప్పనిసరి" అని సూచించారు.క్యాన్సర్ చికిత్సల గురించి ఆయన వివరిస్తూ, "సర్జికల్ థెరపీ, కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు" అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వందేమాతరం గీతం ఆలపించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, ఎఫ్‌డీపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ హనుమ కుమార్, డీఐవో డాక్టర్ రాంబాబు, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండా ర్యాలీ...





**సత్తెనపల్లి,నవంబర్ 7(లక్ష్యం న్యూస్):**
100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించిన అమరావతి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు..వందేమాతరం గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని అమరావతి పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యదేవర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమరావతి పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు100 అడుగుల జాతీయ జెండాతో సత్తెనపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులలో,వీధులలో ర్యాలీ నిర్వహించారు.వందేమాతర గీతం 150 సంవత్సరాల స్మారకోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ నరహరి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ...1875 సంవత్సరం నవంబర్ 7వ తారీఖున వందేమాతరం గీతంను బంకించంద్ర చటర్జీ రాసిన విషయం గుర్తు చేయడం జరిగింది. ఈ వందేమాతర గీతం యావత్ భారతదేశాన్ని ఉద్యమం వైపు నడిపింది. బంకించంద్ర చటర్జీ కవిసామ్రాట్,ఒక రచయిత, ఒక జర్నలిస్ట్ అని,కులమత భావాలను పక్కనపెట్టి అందరం ఒకే జాతి వారమనే భావనతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మంగెనపూడి శ్రీకాంత్, సత్తెనపల్లి పట్టణ ఎస్ఐలు పవన్ కుమార్, శ్రీనివాస రావు,పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు...

# నేడు తెనాలిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

తెనాలి: నవంబర్ 7 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ):విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు వాలి తరచూ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నందున, వాటిని తొలగించేందుకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు, తెనాలి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని, ఆయన కోరారు.

# విద్యార్థుల హక్కుల రక్షణలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

## - సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు

- విద్యాసంస్థలు విద్యార్థుల మానసిక వికాసానికి విద్యా ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి
- ప్రజా ప్రయోజనం దృష్ట్యా అన్ని మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలి

**మంగళగిరి నవంబర్ 07 (లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై అధిక ఫీజులు, కఠిన నియమాలు విధిస్తున్నాయి ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేల్చాలి
లేదంటే సిపిఐ ప్రత్యక్ష పోరాటం చేస్తుంది మీడియాను యూనివర్సిటీలోనికి అనుమతించడం లేదంటే లోపల ఏదో తప్పు జరుగుతుందని నిర్ధారించినట్లేసిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ ఘటన ఆందోళన కలిగిస్తుందని, విద్యార్థుల ఆరోగ్య భద్రత యాజమాన్యం బాధ్యత అని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న ఎస్ఆర్ఎం, విట్, అమృత వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించాలన్న లక్ష్యంతో ఏర్పడినా, ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఇటీవల చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.యూనివర్సిటీ నిర్లక్ష్య వైఖరి పై మండి పడ్డారు.. అమరావతి రాజధాని ప్రాంతంలో ఎస్ఆర్ఎం, అమృత, విట్ యూనివర్సిటి లు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటయ్యాయని తెలిపారు. మంచి విద్యను అందిస్తామనే ప్రచారంతో ఏపీ నవ రాజధాని ప్రాంతంలో ఇవి ఏర్పాటు కావడం పట్ల ప్రజలు హర్షించారని పేర్కొన్నారు. వారి బిడ్డల భవిష్యత్తు కోసం కనీస ప్రశ్నలు కూడా అడగకుండా లక్షల్లో ఫీజులు చెల్లించి చేర్పిస్తున్నారని తెలిపారు.అటువంటి విశ్వ విద్యాలయాలు తల్లి దండ్రుల పాలిట శాపంగా మారకూడదని అన్నారు. విద్యార్థుల ఆత్మ హత్యలకు, మానసిక వేధింపులకు, వారి ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేయటానికి విద్యాసంస్థల్లో అవకాశం ఉండకూడదని అన్నారు. ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయంలో ఫుడ్ పాయిజన్ తో 300 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఆరుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కమిటీతో పాటు ఎస్ఆర్ఎం యాజమాన్యం ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను వెలికి తీసి వాటిని పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఐ, ప్రజా సంఘాలు ప్రత్యక్ష



ఆందోళనకు దిగుతాయని హెచ్చరించారు. విద్యాసంస్థలు వేధింపులకు వేదికలుగా మారకూడదని ఆయన హెచ్చరించారు.దక్షిణ భారతదేశంలో పేరుప్రఖ్యాతులు గాంచిన ఎస్ఆర్ఎం, విట్, అమృత విశ్వవిద్యాలయాలు ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని ప్రాంతంలో స్థాపించబడటం గర్వకారణమైనప్పటికీ, ఇటీవల విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, మానసిక ప్రశాంతతకు సంబంధించిన ఘటనలు తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయని ముప్పాళ్ళ పేర్కొన్నారు. "తమ పిల్లల భవిష్యత్తు కోసం పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లిస్తూ విశ్వవిద్యాలయాలపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులు, ఇప్పుడు భయంతో బతికే పరిస్థితికి చేరుకున్నారు," అని ముప్పాళ్లవ్యాఖ్యానించారు..ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల ఆరోగ్య సమస్యల నేపథ్యంలో నవంబర్ 23 వరకు సెలవులు ప్రకటించడం, హాస్టల్ పరిసరాలను శుభ్రపరుస్తున్నామంటూ మీడియాకు ప్రకటనలు ఇవ్వడం సరిపోదని ఆయన పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులు ఏవో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ముప్పాళ్ళ అన్నారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ నిజమైన విచారణ జరిపి నిష్పక్షపాత నివేదిక ఇవ్వాలి. అలాగే కమిటీ విచారణ సమయంలో మీడియాకు ప్రవేశం కల్పించాలి. మీడియాను లోపలికి అనుమతించకపోవడం అంటే ఏదో దాచిపెట్టాలనే ఉద్దేశమే అని భావించాల్సిందే," అని ఆయన అన్నారు..విద్యాసంస్థలు విద్యార్థుల మానసిక వికాసానికి, విద్యా ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి కాని, వేధింపులకు వేదికలుగా మారకూడదని ముప్పాళ్ల హెచ్చరించారు.విద్యార్థుల ఆత్మహత్యలు, హరాస్మెంట్ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం పర్యవేక్షణ లేకుండా ప్రైవేట్ యాజమాన్యాలు నియంతృత్వ ధోరణిలో వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది," అన్నారు.తమపై ప్రభావం చూపగల రాజకీయ శక్తులు లేకపోతే ఈ విద్యాసంస్థలు ఎవరి మాటా వినవని ఆయన విమర్శించారు.ప్రభుత్వాలు మా మాట వింటాయని యాజమాన్యం చెప్పే స్థితి రావడం విద్యా రంగానికి ప్రమాదకరం. ప్రభుత్వం అంటే భయం లేకుండా ప్రైవేట్ యూనివర్సిటీలు నిర్భయంగా వ్యవహరిస్తున్నాయి, అని ముప్పాళ్ల మండిపడ్డారు. "విద్యార్థి సంఘాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవే. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అవి వేదికలు. ప్రభుత్వం వాటిని నిరోధించడం సరికాదు," అని అన్నారు. ఒకవేళ విద్యార్థి సంఘాలు, మీడియా, ప్రజా ప్రతినిధులను యూనివర్సిటీలోకి అనుమతించకపోతే అది యాజమాన్య దురాగతాల నిర్ధారణేనని ఆయన అన్నారు.ప్రస్తుతం నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం వంటి కొద్ది కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యారంగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నాయని, ఈ ధోరణి విద్యా వ్యవస్థను బలహీనపరుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బలంగా ఉండకపోవడం వల్ల ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులపై అధిక ఫీజులు, కఠిన నియమాలు విధిస్తున్నాయని ముప్పాళ్ళ అన్నారు.అదే విధంగా మెడికల్ విద్యా రంగంలో కూడా ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. "రాష్ట్రంలో ఉన్న 17 మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పగించడం సరైంది కాదు. ప్రజా ప్రయోజనం దృష్ట్యా అన్ని మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలి," అని ముప్పాళ్ల అన్నారు."విద్యార్థుల హక్కులను కాపాడేలా, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యా రంగంలో బలోపేత చర్యలు చేపట్టాలి. పారదర్శకత, బాధ్యత, సమానత్వం విద్యా రంగానికి మూల సూత్రాలుగా ఉండాలి," అని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావు, సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న ఇప్పటంలో మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన మహోత్సవం

## - నియోజకవర్గ గౌడ కుటుంబ సభ్యులందరూ కార్తిక వనసమారాధనకు తరలిరండి

**మంగళగిరి నవంబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు
మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 9వ తేదీన ఆదివారం తాడేపల్లి మండలంలోని ఇప్పటం మామిడి తోటలో నియోజకవర్గ గౌడ సంఘం కార్తిక వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వన సమారాధన ఆర్గనైజింగ్ కన్వీనర్ డాక్టర్ పలగాని శ్రీనివాసరావు తెలిపారు.శుక్రవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2017 వ సంవత్సరంలో 150 మందితో వన సమారాధన ప్రారంభించడం జరిగిందని,అప్పటినుంచి ప్రతి సంవత్సరం వన సమారాధన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు





మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరుపుతున్నట్లు ఈ కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజ్యసభ ఎంపీ పాక సత్యనారాయణ,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్కొనకోళ్ల నారాయణ,వారి తమ్ముడు కొనకళ్ల పుల్లయ్య, పెడన శాసనసభ ఎమ్మెల్యే కాగితపు కృష్ణ ప్రసాద్ హాజరవుతారని తెలిపారు.ఐక్యత చాటుకునేందుకే గౌడ కుటుంబ సభ్యులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.ఈవిలేకరుల సమావేశంలో గౌడ సంఘం నాయకులు వాకా మాధవ్,లచ్చి తులసీదాస్, తాత కోటయ్య, కంచర్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు విన్నవించామంటే - సమస్య ఏదైనా పరిష్కారమైనట్లే



**నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించిన ఎమ్మెల్యే అరవింద బాబు**





**నరసరావుపేట నవంబర్ 07 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేటఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ప్రజావేదిక (%ా+=ా%) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలకు అనుకరణీయంగా నిలిచే ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది. ఎమ్మెల్యేకు తమ సమస్యలు విన్నవించుకుంటే తక్షణమే న్యాయం జరుగుతుందన్న అచంచల విశ్వాసంతో నియోజకవర్గం నలుమూలల నుంచి వందలాది మంది ప్రజలు ఉదయం నుంచే టీడీపీ కార్యాలయానికి చేరుకున్నారు. భూయాజమాన్యం, పెన్షన్లు, రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆసుపత్రులు, రైతు సమస్యలు తదితర విషయాలపై వందలాది వినతి పత్రాలు స్వయంగా డాక్టర్ అరవింద బాబు అందుకున్నారు. ప్రతి వినతినీ ఆలకించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు సూచించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు."ప్రజల సమస్యలు నా సొంత సమస్యలు. ఒక్క రోజు ఆలస్యం లేకుండా పరిష్కరిస్తాం" అని డాక్టర్ అరవింద బాబు హామీ ఇచ్చారు.

# రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## - ఓ రెస్టారెంట్ యాజమాన్యంపై కేసు నమోదు

**మంగళగిరి నవంబర్ 07 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
రెస్టారెంట్లు, హోటల్స్, డాబాలు తదితర ప్రాంతాల్లో ఆహారంలో కల్తీ చోటు చేసుకుంటోంది. నాణ్యత లోపిస్తోంది. అంటూ ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లు వెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆహార భద్రత అధికారులు 8 బృందాలుగా ఏర్పడి మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని హోటల్స్, రెస్టారెంట్ల నందు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆహార నాణ్యత, శుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ బి శ్రీనివాస్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మంగళగిరి పరిధిలోని న్యూ మిశ్రా డాబా, నార్త్ మిశ్రా డాబా, కిచిడి మండి, లిటిల్ విలేజ్ రెస్టారెంట్, బిస్మిల్లా దమ్ బిర్యాని సెంటర్, బరకాస్ రెస్టారెంట్, అభిరుచి రెస్టారెంట్, సహస్ర టిఫిన్, తాడేపల్లి పరిధిలోని అవర్ ప్లేస్, కోడికూర పప్పుచారు హోటల్, బిస్మిల్లా బిర్యానీ ప్యాలెస్ ల నందు తనిఖీలు నిర్వహించాం. అని పేర్కొన్నారు. తాడేపల్లి పరిధిలోని కోడికూర పప్పుచారు హోటల్ నందు రంగు కలిపి ఉన్న డబ్బాలు లభ్యమైనందున సదరు హోటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రంగు డబ్బాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపినట్లు చెప్పారు. మిగిలిన అన్ని హోటల్స్ యజమానులకు శుభ్రత సక్రమంగా పాటించాలంటూ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మరి కొన్ని హోటల్స్ నందు ఉన్నటువంటి నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, వండిన ఆహారాన్ని కొంత శాంపిల్స్ రూపంలో సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపినట్లు చెప్పారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఆహార పదార్థాలు ఉన్నట్లు పరీక్షల్లో తేలితే మిగిలిన హోటల్స్ యజమానుల పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు జి వెంకటేశ్వరరావు, వెంకట రత్నం, ఫుడ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, ప్రణీత్ కుమార్, శివ తేజ, శ్రీధర్ రెడ్డి, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్లు రమేష్ బాబు, లక్ష్మీనారాయణ, దేవరాజు, రుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శనివారం ,8-11-2025

# ఐదవ వార్డు లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన

## ఐదవ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత

### - సాయిరాంకాలనీ, డ్రైవర్స్ కాలనీలలో 12 లక్షల వ్యయం తో రోడ్లు కాలువలు





మధురవాడ లక్ష్యం న్యూస్ నవంబర్ 7

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఐదవ వార్డ్ లో అభివృద్ధి పనులు చాలా చురుగ్గా జరుగుతున్నాయని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు అయిన మొల్లి హేమలత అన్నారు. ఈరోజు సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ లలో గల పలు అభివృద్ధి పనులకు ఆమె భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు మరియు మెట్ల మార్గాలు ఏర్పాటు చేయమని స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టిలో పెట్టడం జరిగిందని అలాగే గత కౌన్సిల్ సమావేశాలలో వినతి పత్రాలు ద్వారా జీవీఎంసీ మేయర్, కమిషనర్ కు కూడా తెలియజేయడం జరిగిందని, అందుకుగాను వార్డులో పలు అభివృద్ధికి పనులకు నిధులు మంజూరయ్యాయని అందులో భాగంగా ఈరోజు కొండవాలు ప్రాంతాలైన సాయిరాం కాలనీ డ్రైవర్స్ కాలనీ శారద నగర్ కాలనీ శివశక్తి నగర్ కాలనీలలో రోడ్లు కాలవలు మెట్ల మార్గాలు పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు లక్ష్మణరావు, ఏఈ తిరుమలరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక నాయకులు బొడ్డేపల్లి రంగారావు, ఆవాల నీలయ్య, కర్రీ సన్యాసిరావు, రోణంకి నారాయణరావు స్థానిక మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 22 వినతులు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు





**విశాఖపట్నం, (లక్ష్యం న్యూస్)**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న %ూ+=ూ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 22 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 07, 3వ జోన్ కు 03, 5వ జోన్ కు 05, 6వ జోన్ కు 04, 8వ జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు

## అనగాని సత్యప్రసాద్ చొరవతో చెరుకుపల్లి మండలం లో విద్యుత్ స్తంభాలు



### - గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న పిట్టు శ్రీనివాస్ రెడ్డి

**చెరుకుపల్లి నవంబర్ 7( లక్ష్యం న్యూస్):-**

రెవెన్యూ %డ% రిజర్వేషన్ స్టాంపు శాఖామాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి చొరవతో అనగాని శివప్రసాద్ గారి అదేశాను సారం బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టు శ్రీనివాస రెడ్డి రేపల్లె పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి చెరుకుపల్లి మండలపార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు గారి ఆధ్వర్యంలో రాంబోట్లవారి పాలెం లో 2001 లో టీడీపీ అధికారంలో ఇచ్చిన %జదీచీ% కాలనీ లో విద్యుత్ లేఖ వాళ్ళు పడుతున్న ఇబంధులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే విద్యుత్ అధికారులను అద్దేశించారు యుద్ధ ప్రాధిపదికన పనులు జరుగుతున్నాయి %జదీచీ% కాలేని వాళ్ళు అనగాని సత్యప్రసాద్ గారికి ఋణపడి ఉంటామని మరియు గ్రామస్థులు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్ల రాఘవా రెడ్డి %జుశ వీూజ% పిట్టు సాంబిరెడ్డి అలుమోలు చిరంజీవి రెడ్డి జన్ని పూర్ణ కుమార్ పిట్టు జనార్దన్ రెడ్డి సాయి స్వామి కుంచల కృష్ణ రెడ్డి పిట్టు శ్రీనివాస్ రెడ్డి చందులూరి వీర భద్రయ మిందాల కోటేశ్వరరావు పిట్టు శివ చంద్ర శేఖర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధ్వానంగా మారిననందిగామ ఆర్టీసీ బస్టాండ్ సౌకర్యాలు నీల్లు ప్రయాణికులు ఫుల్




**నందిగామ లక్ష్యం న్యూస్**

నందిగామ పట్టణ ఆర్టీసీ బస్టాండ్ చూస్తే ఇంతకంటే అధ్వానంగా ఉండే బస్టాండ్ లేదు అనే విధంగా ఉంది.ప్రతినిత్యం వందల బస్సులు వేలల్లో ప్రయాణికులు కానీ ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించడంలో ఆర్టీసీ జగ్గయ్యపేట డిపో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేకుండా మంచినీటి సౌకర్యాలు వద్ద అపరిశుభ్రంగా ఉంటున్నాయి.మరుగుదొడ్లు ఉన్నాయి అంటే ఉన్నాయి అంతే పేరుకే మరుగుదొడ్లు కనీస శుభ్రత కూడా లేకుండా ప్రయాణికులు బస్టాండ్ లోకి వస్తే ముక్కులు మూసుకోవాల్సిందే.ప్రయాణికులు కనీసం కూర్చోవడానికి సౌకర్యం లేకుండా ఉంది. ఫ్యానులు కూడా లేని పరిస్థితి నెలకొంది. బస్టాండ్ లోపల కాలినడకన వచ్చే మార్గంలో బురదమయం. బస్టాండ్ లోపల ఉన్నటువంటి మరుగుదొడ్లు వచ్చేటువంటి మురుగునీరు , మలం ప్రయాణికులు కూర్చున్న వద్దే బయటికి కనిపిస్తా ఉంటుంది.ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సిందే.మందు బాబులకు అడ్డాగా మారిన ఆర్టీసీ బస్టాండ్. బస్టాండ్ లోపలి భాగంలో కోడలు నిండా కింద గుట్కా ఉమ్ములు మయం. వందలలో వచ్చే బస్సులు గుంటలమయమైన ఈ బస్టాండ్ లో బస్సు డ్రైవ్ చేయాలి అంటే నరకం కనిపిస్తుంది అని డ్రైవర్లే అసహనానికి గురై వాపోతున్నారు.దీనికి తోడు ప్రయాణికులు బస్సు ఎక్కాలి దిగాలి అన్న ఆటోలు బస్సుకి ఆనిచ్చి పెట్టడం విడ్డూరం. ఆర్టీసీ కంట్రోల్ అధికారి ఎన్నిసార్లు చెప్పినా కుక్క తోక వంకరు అన్న చందంగా ఆటోలు బస్టాండ్ లోపలే చెక్కర్లు కొడుతూ ఉంటాయి.ఇది బస్టాండ్ ఆ ఆటో స్టాండ అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.దీనికి తోడు బస్టాండ్లో జేబుదొంగలు కూడా ఎక్కువ అయ్యారు. ఇప్పటికైనా డిపో అధికారులు స్పందించి గోతులను పూడ్చి, మౌలిక సదుపాయాలను కల్పించి బస్టాండ్ ను శుభ్రంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్లపై అవగాహన కార్యక్రమం



**యడ్లపాడునవంబర్ 7లక్ష్యం న్యూస్**

నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోపాలపురం ఎం పీ పీ ఎస్, చెంగిస్ ఖాన్ పేట ఎం పి యు పి ఎస్,పాఠశాలలలోని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు మంచి అలవాట్లపై అవగాహన కల్పించినారు. ఫీడ్ బ్యాక్ చురుగ్గా సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు, పెన్సిల్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్,పాల్గొన్నారు. దింతెనపాడు ఎంపీపీస్, తిమ్మాపురం ఎంపీపీస్( హెచ్ డబ్ల్యు) స్కూల్ లో చెవి, ముక్కు, గొంతు, దంతములు సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఫీడ్ బ్యాక్ చురుగ్గా సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు బలపాలు బహుమతులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, ఫౌండేషన్ అధ్యక్షురాలు సువర్ణ నరేంద్ర కుమారి, ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు పాల్గొన్నారు.

## మిరప చెట్టుకు వంకాయలు, టమాటాలు



**జగ్గయ్యపేట , నవంబర్ 7లక్ష్యం న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తకెళ్ళపాడు గ్రామంలో వింత ముత్యాల రజిత రమేశ్ మిరపతోట లో మిరపచెట్టు కు వంకాయలు, టమాటా లు కాసినవి , గ్రామం లోని ప్రజలు చూట్టు ప్రక్కల గ్రామాల వారు తండోప తండాలు గా వచ్చి వారు ఈ వింత విషయాన్ని తెలుసుకొని వచ్చి చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

# వృద్ధాశ్రమంలో అన్నదానం



తెనాలి నవంబరు07(లక్ష్యంన్యూస్) స్థానిక గాంధీ నగర్ లోని శిరిడి సాయి వృద్ధాశ్రమంలో శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో నివసిస్తున్న యోగ సభ్యులు హేమ కుమార్ రెడ్డి, పద్మల మనుమడు చిరసాని వివిన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.వి.యోగ కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య మాట్లాడుతూ ప్రతి పవిత్రమైన కార్తీక మాసంలో పుట్టినరోజు ఆశ్రమంలోని వృద్ధుల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు యోగ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలి రమణయ్య కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శివశంకర్,పసుపులేటి మాణిక్యాలరావు, సావిత్రి, ఆశ్రమ నిర్వాహకులు సుబ్బారావు జగదీశ్వరి, గోవర్ధన్ పలువురు యోగ సభ్యులు పాల్గొన్నారు

# ఆరోగ్యాంధ్ర సాధనే కూటమి లక్ష్యం

## -సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జూలకంటి..!




**వెల్దుర్తి : నవంబర్ 07 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )**

ఆరోగ్యంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల 72 వేలు విలువ చేసే చెక్కులను ఆయన చేతుల మీదిగా పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ.., వైద్య చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం వంటిదని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం పరిధిలోని పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**యడ్లపాడు నవంబర్ 7 లక్ష్యం న్యూస్**

క్యాన్సర్ వ్యాధిపై నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ గ్రామంలోని ఎస్సి కాలనీలో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి అంటే ఏంటి? తెలుగులో కర్కరోగము అంటారు. కణముల పెరుగుదల లేదా కణాల సమూహం అని అంటారు. ప్రతి సంవత్సరం మరణాలకు ప్రపంచవ్యాప్తంగా రెండవ ప్రధాన కారణం క్యాన్సర్., ప్రతి సంవత్సరం 10 మిలియన్లు మంది క్యాన్సర్ తో మరణిస్తున్నారు., రొటీన్ స్క్రీనింగ్ మరియు ముందుగా గుర్తించటం మరియు చికిత్స చేయటం ద్వారా క్యాన్సర్ కు సంబంధించిన మొత్తం మరణాలలో దాదాపు మూడింట ఒక వంతు అరికట్టవచ్చు., నివారణ ముందస్తుగా గుర్తించటం మరియు చికిత్స కోసం వనరులకు తగిన వ్యూహాలను అమలు చేయడం ద్వారా ప్రతి సంవత్సరం మిలియన్లు మంది జీవితాలను రక్షించవచ్చును., క్యాన్సర్ యొక్క మొత్తం వార్షిక ఆర్థిక వ్యయం యూస్ 1.16 ట్రీ యన్లుగా అంచనా చేయబడినది., క్యాన్సర్ అనేది శరీరంలోని సాధారణ కణాల సమూహంలో మార్పులు, అని యంత్రిత అసాధారణ పెరుగుదలకు దారి తీసినప్పుడు సంభవించే ఒక వ్యాధి ఇది కణితి అని పిలువబడే ఒక ముద్దను ఏర్పరుస్తుంది.,

**లుకేమియా గురించి**

రక్తం యొక్క క్యాన్సర్ మినహా అన్ని క్యాన్సర్ల విషయంలో ఇది నిజము., చికిత్స చేయకుండా వదిలేస్తే కణి తులు పెరుగుతాయి., మరియు చుట్టు ప్రక్కల ఉన్న సాధారణ కణజాలానికి లేక రక్త ప్రవాహం మరియు శేషరస వ్యవస్థల ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి చెందుతాయి., మరియు జీర్ణనాడి మరియు ప్రసరణ వ్యవస్థలను ప్రభావితం చేయవచ్చు లేదా శరీర పనితీరును ప్రభావితం చేసే హార్మోన్లు విడుదల చేయవచ్చును., క్యాన్సర్ కణుతులను మూడు గ్రూపులుగా విభజించవచ్చు ఒకటి నిరుపాయమైన కణుతులు రెండు ప్రాణాంతక కణు తులు మూడు ముందస్తు క్యాన్సర్ మూడు రకముల కణుతులను గురించి వివరించరు.

**క్యాన్సర్ రకాలు గురించి**

ఒకటి కార్సినోమా రెండు సర్కోమా మూడు లింఫోమా నాలుగు మైలోమా ఐదు లుకేమియా ఆరు మెదడు మరియు వెన్నుపాము క్యాన్సర్లు. క్యాన్సర్ శరీరంలో ఏ అవయవాలకు ఎక్కువగా వస్తుంది అనే విషయం ఒకటి గొంతు క్యాన్సర్ రెండు గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లెక్స్ వ్యాధి పూర్తిగా విశదపరచడం జరిగినది.,

**క్యాన్సర్ కి సాధారణ లక్షణాలు .**

ఆహారపు అలవాట్లు ఏవి తినాలి ఏమి తినకూడదు అని తెలియపరచడం అయినది. క్యాన్సర్ వ్యాధి ఏ వయసు వారికైనా రావచ్చును క్యాన్సర్ వంశ పరంగా 65% రావచ్చు., క్యాన్సర్ వ్యాధి సాధారణ లక్షణాలు, క్యాన్సర్ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, క్యాన్సర్ కి ఎక్కువగా తినవలసిన ఆహార పదార్ధములు, క్యాన్సర్ పరీక్షలు ఏ వయసు వారు మరియు ఎటువంటి వారు చేయించుకోవాలో తెలియపరచరు. పరీక్షలు ఎన్ని రకాలు మూడు రకాలు గురించి పూర్తిగా వారికి వివరించరు. ఈ కార్యక్రమం నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు నరేంద్ర సువర్ణ కుమారి, ఉప అధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు, పి రాణి (ఏ ఎన్ యం), కరీంబి(యం. యల్. హెచ్. పి), కె. బుజ్జమ్మ(ఆశ), కాలనీ వారు పాల్గొన్నారు.

# ఫైకస్ పార్క్ అభివృద్ధిని సంక్రాంతి కి

## పూర్తి చేయాలి : మంత్రి నాదెండ్ల



తెనాలి నవంబర్ 7 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) స్థానిక వి ఎస్ ఆర్ కళాశాల వద్ద రెండు కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన ఫైకస్ పార్కును వేగవంతంగా పనులు చేపట్టి, సంక్రాంతికి పూర్తి చేయాలని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు కు సూచించారు ఈ మేరకు ఆయన పార్కును సందర్శించి, అధికారులకు తగు సూచనలు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, రాబోవు తరాలకు ఉపయోగపడే విధంగా, కొత్త పంథాలో , నిర్మాణం జరగాలన్నారు. 12 ఏళ్ల క్రితం తలపెట్టిన ఈ కార్యక్రమం, ఇంకా పూర్తి కాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లతో కూర్చుని, పనులు వేగవంతం చేయాలని అన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO